బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

కడవేర్గులో చెక్కును అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి

చేర్యాల, ఆగస్టు 4 : మండలంలోని కడవేర్గుకు చెందిన కొయ్యడ యాదయ్య 4 ఏండ్లుగా వెన్నుముఖకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ దవాఖానలో చికిత్సపొందుతున్నాడు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, తాజా మాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి ఎమ్మెల్యే పల్లా దృష్టి కి తీసుకువెళ్లారు. సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకోగా, రూ. 60 వేలు మంజూరయ్యింది. చెక్కును ఆదివారం గ్రామంలో నాయకులు బాధితుడికి అందజేశారు. నాయకులు కొమ్ముల సాయిలు, అయిలయ్య ఉన్నారు.

'మల్లన్న' క్షేత్రంలో భక్తుల మొక్కులు

రాజగోపురం వద్ద భక్తులు

చేర్యాల, ఆగస్టు 4 : కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం సుమారు 5 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయవర్గాలు తెలిపాయి. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగ రేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరి కొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొండపైన ఉన్న ఎల్ల మ్మను దర్శించుకోవడంతో పాటు బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజ లు నిర్వహించారు. ఆలయ అధికారులు, సిబ్బంది, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఒగ్గు పూజారులు, అర్చకులు భక్తులకు సేవలందించారు.

యువత సన్మార్గంలో నడవాలి

వెలికట్టెలో యువతతో మాట్లాడుతున్న తొగుట సీఐ లతీఫ్, ఎస్సై శ్రీనివాస్

కొండపాక(కుకునూరుపల్లి), ఆగస్టు 4 : యువత సన్మార్గంలో నడవాలని తోగుట సీఐ లతీఫ్ అన్నారు. ఆదివారం కుకునూరుపల్లి పోలీస్స్టేషన్ పరిధిలోని వెలికట్టె గ్రామాన్ని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలో సీసీ కెమెరాల పనితీరును అడిగితెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఐ లతీఫ్ మాట్లాడుతూ గ్రామంలో యువత డ్రగ్స్ భారీన పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లి దండ్రుల మీదనే ఉందన్నారు.

సీఎం రిలీఫ్ఫండ్ చెక్కులు అందజేత

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కోల సద్గుణరవీందర్

కొండపాక (కుకునూరుపల్లి), ఆగస్టు 4 : కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి, రామునిపల్లికి చెందిన రెడ్డమైన లచవ్వ, రెడ్డమైన సత్తవ్వ, సీహెచ్.ఎల్లయ్య, పరశురాములు గతేడాది అనారోగ్యానికి గురై దవఖానలో చికిత్స పొందారు. సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకోగా, మంజూరైన రూ. 2,17,50 చెక్కులను ఆదివారం కోల సద్గుణ రవీందర్ బాధిత కుటుంబ సభ్యులకు అంద జేశారు.

గజ్వేల్లో..

గజ్వేల్, ఆగస్టు 4: సీఎం సహాయనిధి పేదలకు ఆర్థిక భరోసాను అందిస్తున్నదని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన బాధితులకు ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన ఎర్ర భానుప్రసాద్కు రూ.46,500, దంచెట్టి అనూష్కు రూ. 28 వేలు, మారుతికి రూ.39 వేలు, పాల బాల్నర్సవ్వకు రూ.7 వేలు, బోయిన లావణ్యకు రూ.18 వేలు, అడేపు శ్రీనిజకు రూ.45 వేలు, రామచంద్రానికి రూ. 25 వేలు, అశోక్కు రూ. 39వేల చెక్కులను అందజేశారు. నాయకులు రాజిరెడ్డి, శ్రీనివాస్రెడ్డి, పాల రమేశ్ గౌడ్, అహ్మద్, నిజాం, సత్యగౌడ్, అశోక్, ముత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ : సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మాదాసు శ్రీనివాస్

మొక్కలు నాటి సంరక్షించాలి

సిద్దిపేట, ఆగస్టు 4 : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలో సిద్దిపేట మార్నింగ్ వాక్ర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు పంపిణీ చేశారు.అసోసియేషన్ సభ్యులు వన్ టౌన్ ఎస్సై నర్సింహారావుకు మొక్కను అందజేశారు. సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు

ఔషధ మొక్కల పంపిణీ

సిద్దిపేట టౌన్,ఆగస్టు 4: వృక్షాలను రక్షించడం.. యోగాను జీవితంలో భాగం చేసుకోవడం మూలంగా సంపూర్ణ ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తోట అశోక్ అన్నారు. స్థానిక శ్రీనివాస ధ్యాన మందిరంలో ఆదివారం మూలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంజయ్య,రాములు,నరసింహులు,స్వామి, శ్రీనివాస్రెడ్డి, సంధ్య, రాజ్ కుమార్, సాయితేజ్, మనోహర్, మనీషా, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

చేర్యాల, ఆగస్టు 4: చేర్యాల పట్టణంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఆదివారం చేర్యాల ఎస్సై నీరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈనెల ఒకటిన తుమ్మలపల్లి లచ్చవ్వ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణలో భాగంగా నిందితులను పట్టుకొని వారి వద్ద దొంగిలించిన బంగారు పుస్తెల తాడు, వెండి పట్టగొలుసులు, కడియాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

గోదావరి జలాలతో లద్నూర్ రిజర్వాయర్ను నింపాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 4 : దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలతో మద్దూరు మండలంలోని లద్నూర్ రిజర్వాయర్ను నింపాలని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం లద్నూర్ రిజర్వాయర్ను స్థానిక రైతులతో కలిసి సీపీఎం నాయకులు సందర్శించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆలేటి యాదగిరి మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా.. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా లద్నూర్ రిజర్వాయర్ను గోదావరి జలాలతో నింపి కాల్వల ద్వారా మద్దూరు, ధూళిమిట్ట మండలాలలోని చెరువు, కుంటలను నింపాలన్నారు. భూగర్భజలాలు అడుగంటిపోతుండడంతో బోరుబావులు ఎండిపోతున్నాయని, దీంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రిజర్వాయర్లను గోదావరి జలాలతో నింపాలని లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలను చేపట్టనున్నట్లు హెచ్చరించారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు కొండూరి ఎల్లస్వామి, నాయకులు రాగుల రవి, కొమ్ము భాస్కర్, గిల్ల కుమార్, పాకాల రాములు, తాడూరి సత్తయ్య, గుత్తి సిద్దులు, మానేపల్లి సుభాజీ, మానేపల్లి బాబు, చిలుక కిష్టయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

లద్నూర్ రిజర్వాయర్ను సందర్శించి మాట్లాడుతున్న ఆలేటి యాదగిరి

ప్రభుత్వ ఉద్యోగాలు రాక..

ప్రభుత్వం ఉద్యోగాలు రాకపోవడంతో ప్రైవేట్ బడుల్లో ఉద్యోగ విధులు నిర్వహిస్తూ జీవనం గడుపుతున్నాం. ప్రైవేట్ స్కూల్ లేకుంటే మా బతుకులు రోడ్డున పడేవి. ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యంశాలను బోధించి ఉపాధ్యాయులను సీఎం రేవంత్రెడ్డి అవమాన పరిచే విధంగా మాట్లాడడం బాధకరంగా ఉన్నది. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా అర్హత కలిగి ఉన్న వారు మాత్రమే విద్యార్థులకు విద్యా బోధనలు చేస్తున్నాం. నేను ఎంఎస్సీ మ్యాథ్స్ బీఈడీ పూర్తి చేసిన నాకు ఉద్యోగం లేకపోవడంతో ప్రైవేట్ స్కూలే బతుకు బండిని నడిపిస్తున్నది.

-ఎన్.కుమార్, ఎంఎస్సీ, మ్యాథ్స్ బీఈడీ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, మిరుదొడ్డి

బీపీ, బీఈడీ చేసిన వారిమే..

ఎంఎస్సీ ఫిజిక్స్, బీఈడీ పూర్తి చేసిన నాకు రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ వేయకపోవడంతో నిరుద్యోగులుగా మారిపోయాం.. ప్రైవేటు పాఠశాలలే మాకు నేడు జీవనాధారంగా మారి ఉపాధిని కల్పిస్తున్నాయి. సీఎం రేవంత్రెడ్డి ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను కించ పరిచే విధంగా మాట్లాడడం సరైన విధానం కాదు. మాకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాం.

-డి.మహేశ్, ఎంఎస్సీ, ఫిజిక్స్, బీఈడీ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, మిరుదొడ్డి

పరామర్శ..

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

చేర్యాల, ఆగస్టు 4 : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డికి మాతృవియోగం కలిగింది. తల్లి పుర్మ రాధమ్మ ఆదివారం వేకువజామున మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్రెడ్డి మృతురాలి భౌతికదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ చైర్మన్ ఆగంరెడ్డిని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. పుర్మ ఆగంరెడ్డిని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న మొగుళ్ల రాజిరెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 4 : మద్దూరు మండలంలోని రేబర్తిలో కోట రాజు, బొమ్మ మల్లమ్మ, బోడపట్ల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి ఆదివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్లు బండి శ్రీనివాస్, కూకట్ల బాలరాజు యాదవ్, బొమ్మగాని శివయ్యగౌడ్, నాయకులు పుల్లూరి రాజు, మహేశ్, గూళ్ల రాజు, కర్రెడ్ల రఘునందన్రెడ్డి, నీరటి రమేశ్, అవధూత రవీందర్, కొండ నర్సింహులు, సత్యం, అనిల్, రాజు, శేఖర్, రమేశ్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సిద్దిపేట టౌన్, ఆగస్టు 4 : సిద్దిపేట మార్కెట్ చౌరస్తాలోని వీర హనుమాన్ ఆలయ వార్షికోత్సవం, దేవాలయంలో ఆదివారం ఆషాఢ మాసోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారి ప్రత్యేక అభిషేకం, అర్చన పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి పల్లకీ సేవా పట్టణ పురవీధుల గుండా కోమటి చెరువు వరకు ఊరేగించి చక్రస్నానం జరిపించారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు.

వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

హుస్నాబాద్రూరల్, ఆగస్టు 4: హుస్నాబాద్ పట్టణంలోని మెయిన్రోడ్డులో ఆదివారం వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్య రోజు అన్నదానం చేయడం వల్ల పూర్వీకుల ఆశీర్వాదం లభిస్తుందని అందులో భాగంగానే ప్రతి నెలా అమావాస్య రోజు అన్నదానం నిర్వహిస్తున్నామని సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. వాసవి సేవాసమితి సభ్యులు నీరుమల్ల రవీందర్, చొల్లేటి సాంబమూర్తి, జిల్లా కిరణ్కుమార్, గౌరిశెట్టి కిరణ్ కుమార్, కంభంపాటి రాంబాబు, దొమ్మాటి రమేశ్, నార్ల చంద్రశేఖర్, కోలేటి శ్రీనివాస్, వెనిశెట్టి శివప్రసాద్, నూకల హరీశ్, పబ్బ నాగరాజు, బెజుగం రమేశ్ తదితరులు ఉన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

విద్యాశాఖ డైరెక్టర్కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎస్ప ఉద్యోగులు

జగదేవ్పూర్, ఆగస్టు 4 : సమగ్ర శిక్షా ఉద్యోగులకు టైం స్కేల్ అమలు చేయడంతో పాటు రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఆదివారం పాఠశాల డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డికి మండల సమగ్ర శిక్షా ఉద్యోగులు సీఆ ర్పీ దయానంద్, ఎంఐఎస్ గోవర్ధన్ వినతిపత్రం అందజేశారు. జగదేవ్పూర్ కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి డైరెక్టర్ను సమగ్ర శిక్షా ఉద్యోగులు కలిసి తమకు టైం స్కేల్ అమలు చేసేలా చూడాలని కోరారు. అంతకు మందు పీఆ ర్టీయా జిల్లా అధ్యక్షుడు శశిధర్శర్మ, పీఆ ర్టీయా నాయకులు శేఖర్, నాగరాజు, లింగం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కేజీబీవీ ఎస్వో ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

అసైన్ భూములకు హక్కులను కల్పించాలి

మిరుదొడ్డి, ఆగస్టు 4 : రైతుల అసైన్ భూములకు హక్కులు కల్పిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో భూ హక్కుల బిల్లును సీఎం రేవంత్రెడ్డి ప్రవేశ పెట్టాలని అసైన్ భూ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు అన్నారు. ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి వరంగల్ డిక్లరేషన్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రైవేటు టీచర్లకు సీఎం క్షమాపణ చెప్పాలి

మాట్లాడుతున్న బియ్యా రమేశ్

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 4 : సీఎం రేవంత్రెడ్డి అనాలోచితంగా, అవగాహనరాహిత్యంతో ప్రైవేటు టీచర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, తెలంగాణలో పనిచేస్తున్న సుమారు 3 లక్షల ప్రైవేటు టీచర్లకు వెంటనే క్షమాపణలు చెప్పాలని తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం రాష్ట్ర నాయకుడు బియ్యా రమేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చేతనైతే ప్రైవేటు టీచర్లు యాజమాన్యాల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

అర్హత ఉన్నా రుణమాఫీ కాలేదు..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. లక్షలోపు రుణమాఫీ కోసం నాకు అన్ని అర్హతలున్నా రుణమాఫీ మాత్రం కాలేదు. 2022లో మద్దూరు ఏపీజీవీబీ బ్యాంక్లో రూ.80వేల రుణాన్ని రెన్యూవల్ చేశాను. అయినప్పటికీ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన లిస్టులో నాపేరు లేదు. ఇదే విషయాన్ని బ్యాంక్ మేజేజర్ దగ్గర అడిగితే నీ పేరు లిస్టులో రాలేదని, వ్యవసాయ శాఖ అధికారులను కలువాలని చెప్పారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తే తమకు కూడా కారణాలు తెలియవని, మీ ఫైల్ను మరోసారి పంపిస్తామని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా నాకు అన్ని అర్హతలున్నా ఎందుకు రుణమాఫీ కాలేదో అర్థమవ్వడం లేదు. ప్రభుత్వం అర్హతలున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలి. నాకు న్యాయం చేయాలి.

-బొమ్మ ఐలయ్య, రైతు, రేబర్తి, మద్దూరు మండలం(సిద్దిపేట జిల్లా)

లిస్టులో నాపేరు రాలేదు..

నాకు 2 ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమి ఉంది. నేను గజ్వేల్ మంజీరా బ్యాంక్లో నాలుగేండ్ల కిత్రం రూ.55 వేలు పంటరుణం తీసుకున్న. పంటరుణం తీసుకున్నప్పటి నుంచి ఒక సారి మాత్రమే రెన్యువల్ చేసుకున్న మళ్ల చేయలె. మొన్న ప్రభుత్వం లక్ష రూపాయలలోపు రుణమాఫీ చేస్తామని చెప్పగానే సంతోషం అనిపించింది. రుణమాఫీ లిస్టు మా ఊరి గ్రామ చావిడివద్ద వేశారు. కానీ అందులో నాపేరు రాలేదు.

-లింగ నర్సింహులు, రైతు, మైలారం, వర్గల్ మండలం (సిద్దిపేట జిల్లా)

రుణమాఫీ అయితదో లేదో..

ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ అయితదో..లేదో అనే అనుమానం మొదలైంది. నాకు రెండెకరాల పది గుంటల భూమి ఉంది. నాలుగేండ్ల కిందట అక్కన్నపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రూ. 1.10లక్షల రుణం తీసుకున్నా. ఏటా రెన్యువల్స్ చేస్తున్నా. రెండో విడత రుణమాఫీ లిస్ట్లో నా పేరు రాలేదు. బ్యాంకు వస్తే మాకు ఏం తెలియదు, అగ్రికల్చర్ ఆఫీసుకు పొమ్మంటున్నారు. అక్కడికి వెళ్లే లిస్టులో పేరు లేదనీ, మూడో విడుత లిస్టు వచ్చే వరకు చూస్తామన్నారు. నా భార్య పేరిట కూడా కొంత భూమి ఉన్నది. అమెకు కూడా రుణమాఫీ జరగలేదు. ఏవరికి చెప్పాలో, ఏం చేయాలో అర్థం కానీ పరిస్థితి. బయట మాత్రం రుణమాఫీ అంటూ గొప్పలు చెప్పుతున్నారు.

-లకావత్ స్వామి, రైతు, ఫకీర్తండా, అక్కన్నపేట మండలం(సిద్దిపేట జిల్లా)

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే..

హుస్నాబాద్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని మండలంలోని మహాసముద్రం గండి వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

-హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 4

అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

1987- 88ఎస్ఎస్సీ బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు, ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలో అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. పాతజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి మహేందర్, జర్నలిస్టులు రామకృష్ణ, బూట్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అయిత శ్రీధర్, హరిబాబు, గుర్రాల సంజీవ రెడ్డి, రాంనారాయణ, గాజుల గణేశ్, శ్రీనివాస్రావు, వెంకటస్వామి, చొక్కాచారి, బుక్క పాండు, రిక్కల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. -హుస్నాబాద్టౌన్, ఆగస్టు 4

ఆకట్టుకున్న సాధనాసురుల ప్రదర్శన

చేర్యాల, ఆగస్టు 4 : పట్టణ పద్మశాలీ సామాజికవర్గం ఆధ్వర్యంలో ఆదివారం చేర్యాలలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సాధనాసురుల ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. సాధనాసురుల ప్రదర్శన వారి చేసిన విన్యాసాలు,ఆటలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పట్టణ పద్మశాలీ సమాజం, యువజన సంఘం అధ్యక్షుడు దూడం వెంకటేశం, ఆడెపు మహేశ్, సామాజివర్గం సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

మిరుదొడ్డిలో బాబూ జగ్జీవన్రామ్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

మిరుదొడ్డి, ఆగస్టు 4 : ఏండ్ల తరబడి ఎదురు చూసిన ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకటించడం హర్షణీయమని మాదిగ దండోరా జిల్లా కార్యవర్గ సభ్యుడు ధర్మారం బాబు అన్నారు. సుప్రీ కోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం మిరుదొడ్డి టౌన్లో బాబూ జగ్జీవన్రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మూలంగా ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటాయని సంతోషం వ్యక్తం చేశారు. నాయకులు మల్లయ్య, నర్సింహులు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్లో..

మర్కుక్, ఆగస్టు 4 : మండలంలోని ఎర్రవల్లిలో మండి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడికి క్షీరాభిషేకం చేశారు. మొండి భిక్షపతి, గీసుమ లైశం,పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ..

చిన్నకోడూరు, ఆగస్టు 4: ఎస్సీ వర్గీకరణకు అనుకులంగా సుప్రీంకోర్టు తీర్పును ఇవ్వడంపై మండల పరిధిలోని రామునిపట్ల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నాయకులు జేరిపోతుల లక్ష్మణ్, కర్ర మాణిక్యం, మాజీ సర్పంచ్ జేర్రి పోతుల శ్రీనివాస్, నర్సింహులు, సురేందర్, రమేశ్, సాగర్, రాజు, ఉదయ్, మల్లయ్య, ఎల్లయ్య, చంద్రం, లింగం, కనకయ్య, మహేశ్, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 4 : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునివ్వడం హర్షణీయని మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామ మాజీ సర్పంచ్లు రామడుగు బాలరాజు, జీడికంటి సుదర్శన్ అన్నారు. ఆదివారం ఎమార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు పాకాల ఇసాక్, జీడికంటి రవిరాజ్, పాకాల ఆదాం, కొమ్ము భాస్కర్, మల్లారపు ప్రభాకర్, రాహుల్, భాస్కర్, జీడికంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్

బెజ్జంకి, ఆగస్టు 4: ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నయో చెప్పకుండా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ నాయకుడు కనగండ్ల తిరుపతి అన్నారు. ప్రభుత్వం దగ్గర ఖాళీ అయే ఉద్యోగాల సంఖ్య స్పష్టంగా ఉంటుందని, కానీ స్థానిక ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను ప్రకటించిందన్నారు. రెవెన్యూ విభాగంలో జూనియర్ రెవెన్యూ అధికారులను నియస్తామని ప్రకటించిన ప్రభుత్వం, జాబ్ క్యాలెండర్లో దాని ఊసే ఎత్తలేదన్నారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు మద్దుతు ఇవ్వడమే కాకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పోతారం(ఎస్) సందర్శన

గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్, ఎస్సై మహేశ్

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 4 : మండలంలోని పోతారం(ఎస్) గ్రామాన్ని ఆదివారం హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్సై మహేశ్తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలోని పలు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 నంబర్కు ఫిర్యాదు చేయాలన్నారు.

నేడు కలెక్టరేట్ ముట్టడి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘ నేతలు

సంఘాల సమావేశం ఆదివారం సిద్దిపేట ప్రెస్క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామన్నారు. న్యాయపోరాటం కోసం సిద్దిపేట జిల్లా ఎస్సీ మాల కుల సంఘాలు ఐక్య పోరాట సాధన సమితిని ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగా సోమవారం చలో కలెక్టరేట్ ముట్టడిని తలపెట్టామన్నారు. దేవయ్య, శ్రీరాములు, సత్తయ్య, రాజు, బాలపోచయ్య, నరసింహారావు, విజయ్, యాదగిరి, సత్యనారాయణ, ఎల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాటలతో మభ్యపెడుతున్న ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనాకర్ రెడ్డి

సిద్దిపేట టౌన్, ఆగస్టు 4 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఎనిమిది నెలలు అవుతున్నా ఇప్పటి వరకు మాటలు తప్ప చేతల్లో పనితనం చూపడం లేదని తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్రెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రం సిద్దిపేటలో శిశు